

శ్రీవారి సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి, నిమ్మగడ్డ ప్రసాద్,గవర్నమెంట్ చీఫ్‌విప్ జంగా కృష్ణమూర్తిలు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

ఉద్యమ గొంతుక నొక్కేస్తున్నారు

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి : నిరసన తెలిపే ప్రాథమిక హక్కును వైసిపి ప్రభుత్వం హరించేస్తోందనీ, ఉద్యమ గొంతుకను నొక్కేస్తున్నారని తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనీ, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఉద్ఘాటించారు. శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఏడాది మార్చి నెలలో జరుగనున్న శాసనమండలి ఎన్నికల్లో ప్రొగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్) అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల నియోజకవర్గం నుంచి పట్టభద్రుల అభ్యర్థిగా తాను, ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థిగా పొక్కిరెడ్డి బాబురెడ్డి పోటీ చేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు, పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును పీడీఎఫ్ అభ్యర్థులకు వేసి తమను గెలిపించాలని కోరారు. తాము ఏ రాజకీయ పార్టీకి వ్యతిరేకం కాదని... అలాగని అనుకూలమూ కాదన్నారు. తమది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పట్టభద్రుల పక్షమన్నారు. తమను గెలిపిస్తే ఉద్యోగ, ఉపాధ్యాయులు, పట్టభద్రుల సమస్యలతో పాటు అసంఘటితరంగం కార్మికులు, రైతుల సమస్యలపై శాసనమండలిలో వాణి వినిపించి, వారికి న్యాయం చేయడానికి కషి చేస్తామన్నారు. ఇక రాష్ట్రంలో ప్రస్తుతం 65వేల మంది ఒప్పంద, 2.45లక్షల మంది తాత్కాలిక, పొరుగుసేవల సిబ్బంది పనిచేస్తున్నారని చెప్పారు. జగన్ తన పాదయాత్ర సందర్భంగా ఈ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరణ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. వీరికి ఉద్యోగ భద్రత లేక... జీతాలు చాలక అనేక ఇబ్బందులు పడుతున్నారని మీగడ వెంకటేశ్వరరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఒడిశాలో ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఇటీవల తన జన్మదినం పురస్కరించుకుని 65వేల ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇక పంజాబ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో సీపీఎస్ రద్దు చేశారన్నారు. తాము అధికారంలోకి వస్తే గుజరాత్‌లో సీపీఎస్ రద్దు చేస్తామని ఆప్ అధినేత కేజ్రీవాల్ హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత ప్రియాంక గాంధీ కూడా ఇదే హామీ ఇచ్చారన్నారు. తాము అధికారంలోకి వస్తే వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిన జగన్... అధికారంలోకి వచ్చాక మాట తప్పారన్నారు. సీపీఎస్ కోసం ఉద్యమిస్తున్న ఉద్యోగులను కర్కశంగా అణచి వేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఎస్ ఉద్యమంలో పాల్గొన్నందుకు వందలాది మందిని అరెస్టు చేయడంతో పాటు సుమారు 10వేల మందిపై అక్రమ కేసులు బనాయించిన ఘనత జగన్ సర్కారుకు దక్కిందన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం ప్రాథమిక హక్కు అని...అయితే జగన్ ప్రభుత్వం జగన్ ప్రభుత్వం ఈ హక్కును కాలరాస్తోందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై ఈ సర్కారు ప్రజాస్వామ్యబద్ధంగా చర్చలు కూడా జరపడం లేదన్నారు. ఇలా చేయడం మంచి పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయులకు 7 డీఏలు బకాయి ఉన్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రపదేశ్ చరిత్రలో ఏనాడూ ఇలా 7డీఏలు బకాయి పడిన ప్రభుత్వం లేదన్నారు. ఏపీలో ఖాళీగా ఉన్న 28వేల ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం రద్దు చేసిందని మీగడ వెంకటేశ్వరరెడ్డి ఆరోపించారు. రేషనలైజేషన్ ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా 56వేల ఉపాధ్యాయ పోస్టులను అధికంగా చూపుతున్నారన్నారు. ఇక బదిలీల్లో జాప్యం చోటు చేసుకుంటున్నందున పదోన్నతి పొందిన వారు నష్టపోయే ప్రమాదముందన్నారు. ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ వెంటనే చేపట్టాలని ఆయన డిమాండు చేశారు. పాఠశాలల్లో సర్దుబాట్లు ఆపాలన్నారు. మార్చి నెలలో జరిగే శాసనమండలి ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థులను గెలిపిస్తే ఈ సమస్యలపై పోరాటం చేసి న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ప్రొఫెషర్ ఎస్ఎం షరీఫ్, సీఐటీయూ నేతలు అంగేరి పుల్లయ్య, గంధం మణి, పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

85 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

9 మంది స్మగ్లర్ల అరెస్ట్, నాలుగు వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి (మంగళం) : పాపవినాశనం, తిరుమల ఘాట్‌రోడ్డు పరిధిలోని మార్గాలలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు జరిపిన దాడుల్లో 85ఎర్రచందనం దుంగలు, నాలుగు ద్విచక్రవాహనాలు, మరో అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్ వాహనాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు తొమ్మిది మంది స్మగ్లర్లను అరెస్ట్ చేశారు. శనివారం టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ మేడా సుందరరావు మాట్లాడారు. కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్‌కుమార్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్సు ఎస్పీ ఆదేశాల మేరకు ఆర్ఐ సురేష్ కుమార్‌రెడ్డి ఆధీనంలోని మూడు బందాలు శుక్రవారం రాత్రి నుంచి తిరుమల, పాపవినాశనం ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టినట్లు సిఐ రామకష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ రామకష్ణ మాట్లాడుతూ ఒక బందం పాపవినాశనం పరిధిలో 30 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరో బందం తిరుమల నుంచి తిరుపతికి వచ్చే ఘాట్ రోడ్డులోని 7వ మైలు వద్ద కొంత మంది ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతుండగా చుట్టుముట్టి వారి నుంచి 30ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామన్నారు. దీనికి సంబంధించి 8మంది స్మగ్లర్లను అరెస్టు చేసి నాలుగు మోటారు సైకిళ్లు, ఒక అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్ స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుకున్న వారందరూ తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన పెంచలయ్య (49), పరంధామయ్య (45), సందూరి సుబ్రమణ్యం (36), బోయలగడ్డ మునస్వామి (68), మంకు వరదరాజులు (60), నారగంటి మురళి (45), కొండారెడ్డి చెంగల్రాయుడు (36), మల్లికార్జున (25)గా గుర్తించామన్నారు.

అదే విధంగా మరో బందం తిరుమల నుంచి తిరుపతి వచ్చే మార్గంలో 6వ మైలు వద్ద కొంతమంది ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతుండగా టాస్క్‌ఫోర్సు బందం చుట్టుముట్టే ప్రయత్నం చేసి అందులో ఒకరిని అరెస్టు చేయగా ఆరుముల్ల శ్రీనివాసులు (24)గా గుర్తించామన్నారు. ఈసంఘటనలో 25దుంగలు స్వాధీనం చేసుకున్నామని మొత్తం 85 ఎర్రచందనం దుంగలు 1.5టన్నుల బరువు ఉన్నాయని, వీటి విలువ రూ.1.20కోట్లు ఉంటాయని సీఐ తెలిపారు. పారిపోయిన స్మగ్లర్ల కోసం గాలింపులు చేపట్టినట్లు తెలిపారు. టాస్క్‌పోర్సు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

స్వాధీనం చేసుకున్న దుంగలు, వాహనాలను చూపుతున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

రోడ్లపైన, కాలువల్లో చెత్త వేయకండి : కమిషనర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: రోడ్లపైన, కాలువల్లో చెత్తవేయకుండా తమ సిబ్బందికి అందజేసి నగర పరిశుభ్రతకు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం నగరపాలక సంస్థ పరిధిలోని 16వార్డులో గల యాదవవీధి, దాసరిమఠం, ఎస్‌బిఐ కాలనీలో జరుగుతున్న పారిశుధ్య పనులను కార్పొరేటర్ మోహన్‌కష్ణతో కలసి కమిషనర్ పరిశీలించారు. అక్కడక్కడా డ్రైనేజీ కాలువల్లో చెత్త ఉండటాన్ని గుర్తించి కాలువలు బాగా శుభ్రం చేయాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. ప్రజలు, దుకాణ దారులు రోడ్లపైన, కాలువల్లో చెత్త వేయరాదని అన్నారు. అలా ఎవరైనా వేస్తే వారికి జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. ప్రతినిత్యం తమ సిబ్బంది మీ వీధుల్లోకి వస్తున్నారని, మీరు తడి, పొడి చెత్త వేర్వేరుగా అందిచాలన్నారు. నగర పరిశుభ్రతకు ప్రజలు కూడా తమవంతుగా సహకరించాలని కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. దాసరిమఠంలో డ్రైనేజీ కాలువ పగిలి పోయి తాగునీటిలో కలుస్తున్నాయని కార్పొరేటర్ తెలుపగా కమిషనర్ పరిశీలించారు. వెంటనే పరిష్కరించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ హరికష్ణ, శానిటరి సూపర్ వైజర్ సుమతి, వార్డు నాయకులు అమోస్ బాబు, పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

ఇంటి నిర్మాణాలు పూర్తి చేయండి : కమిషనర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: జగనన్న కాలనీల్లో ఎక్కువమంది కూలీలను పెట్టి త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని కమిషనర్ అనుపమ అంజలి అధికారులను ఆదేశించారు. ప్రతిశనివారం హౌసింగ్‌డే కార్యక్రమంలో భాగంగా చిందేపల్లిలోని జగనన్న కాలనీలో జరుగుతున్న నిర్మాణపనులను ఇంజినీరింగ్, హౌసింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్మాణపనులు ఆలస్యంగా జరుగుతున్నాయని ఎక్కువ మంది కూలీలను పెట్టి త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే నిర్మాణాలకు అవసరమైన సిమెంట్, బ్రిక్, గుల్ల, స్టీల్ వంటి వాటిని ముందుగానే లేఔట్‌లకు చేర్చుకోవాలన్నారు. నిర్మాణాలు సకాలంలో పూర్తిఅయ్యేలా నిత్యపర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డీఈ గోమతి, హౌసింగ్, ఇంజినీరింగ్ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, డాక్టర్ అంబేద్కర్ ఆశయం చదివే సంపద అన్నారని ఆ మేరకు ప్రాధాన్యత ఇస్తున్నారని డిప్యూటీ సీఎం జిల్లా ఇన్చార్జి మంత్రి నారాయణస్వామి అన్నారు. మనప్రాచీన సంస్కృతి సాంప్రదాయ కళలను భావితరాలకు అందించడమే లక్ష్యంగా ఒక కళాకారునిగా కళాకారులకు అండగా ఉంటామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడాశాఖ మంత్రి ఆర్‌కె. రోజా అన్నారు. శనివారం ఉదయం స్థానిక మహతి ఆడిటోరియంలో జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు నేటి నుంచి మూడు రోజులు (19, 20, 21) జరుగుతాయి. ఈ సందర్భంగా వివిధ కళారూపాలకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించే కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మంత్రి ఆర్కే రోజా, ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం, అతిథులుగా తిరుపతి పార్లమెంటు సభ్యులు డాక్టర్ గురుమూర్తి, ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష, సంస్కృతిక శాఖ ఛైర్మన్ వంగపండు ఉషా, జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ, డైరెక్టర్ మల్లికార్జున్ రావు, సినీ డైరెక్టర్ ఆర్కే సెల్వమణి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ కళాకారులు తప్పనిసరిగా ఉన్నత చదువులు చదవాలని అప్పుడే జగనన్న ఆశయం నెరవేరుతుందన్నారు. జగనన్న జన్మదినాన్ని పురస్కరించుకొని నేడు ఈ స్వర్ణోత్సవ సంబరాలకు శ్రీకారం చుట్టడం మంత్రి రోజాను అభినందిస్తున్నానని అన్నారు. మంత్రి రోజా మాట్లాడుతూ తిరుపతిలో పుట్టిన నేను కళా రంగంలో రాణించడం వల్లే నేడు గుర్తింపు వచ్చి రాజకీయాల్లో రాణించి నేడు మంత్రిగా కళా రంగానికి సేవ చేసే భాగ్యం లభించిందన్నారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ప్రాచీన కళాకారులను ప్రోత్సహించే రీతిగా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్ర నాథ్‌రెడ్డి ,సెట్విన్ సీఈవో మురళి కృష్ణ, స్థానిక కళాకారులు పాల్గొన్నారు.

కళాశాలలో టాయిలెట్లకు తాళం... ?

ఇబ్బంది పడుతున్న సిబ్బంది, విద్యార్థులు



ప్రజాశక్తి- క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సైన్స్ కళాశాల పరిధిలో గత రెండు రోజులుగా ఎస్వీయూలో ఏపీ పీజీ సెట్ విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సైన్స్ కళాశాలలోని మొదటి అంతస్తులో విద్యార్థులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేస్తున్నారు. అక్కడ చేస్తున్న సిబ్బందికి కనీస సౌకర్యాలు అందించలేదని తీవ్రం మనోవేదన చెందారు. ప్రజాశక్తి విలేకరితో వారు తమ సమస్యలను, గోడును చెప్పుకున్నారు. కళాశాలలో కొత్తగా నిర్మించిన మొదటి అంతస్తులోని టాయిలెట్లకు తాళంవేసి ఉంచడం చాలా ఇబ్బందికరంగా ఉందని, ప్రతిసారి టాయిలెట్ల కోసం చాలా దూరం వెళ్లి రావాల్సి వస్తుందని, ఇక్కడ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఆలస్యం అవుతుందని వాపోయారు.

ఇదే కాదు వివిధ కళాశాల ఆధ్వర్యంలోని చాలా మహిళా టాయిలెట్లను పరిశుభ్రం చేసే పరిస్థితి కనపడలేదు. అందుకు కారణం మహిళా టాయిలెట్ల తాళాలు ఎవరి దగ్గర ఉన్నాయో కూడా శానిటేషన్ సిబ్బందికి తెలియకపోవడమే కారణం. అంతేకాదు వివిధ కళాశాల ఆధ్వర్యంలోని లిఫ్టు సరిగా పనిచేయకపోవడం నాక్ తొందరలో వర్సిటీని సందర్శించిన నేపథ్యంలో ఇవన్నీ కూడా కీలకంగా కనిపించే అవకాశం ఎక్కువగా ఉందని బోధనేతర సిబ్బంది వాపోతున్నారు. వర్సిటీ అధికారులకు బిల్లుల పైన ఉన్న శ్రద్ధ కనీస సౌకర్యాలు కల్పించడంపై లేకపోవడం చాలా విడ్డూరంగా ఉందని విద్యార్థి సంఘం నేతలు, బోధనేతర సిబ్బంది తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.

రుచికి, శుచికి.. కేరాఫ్ 'చిల్లీస్'

తాజా ఆహార పదార్థాలే ప్రత్యేకత

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తాజా ఆహారపదార్థాలతో నాణ్యమైన ఆహారం అందిస్తూ.. రుచికి, శుచికి చిల్లీస్ రెస్టారెంట్ కేరాఫ్‌గా నిలుస్తోందని ఆ రెస్టారెంట్ అధినేత వైకుంఠం వీరాంజనేయులు (అంజీ) తెలిపారు. స్థానిక ఎయిర్‌బైపాస్ రోడ్డులోని టివిఎస్ షోరూమ్ సమీపంలో ఏర్పాటు చేసిన చిల్లీస్ రెస్టారెంట్ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ కడపజిల్లా ఎర్రగుంట్ల మండలం రంగసానపురం గ్రామంలో సాధారణ రైతు కుటుంబమైన వై.రామాంజనేయులు, వై.లక్ష్మీదేవి దంపతులకు జన్మించిన తను విలువలతో పెరిగి, సమాజానికి తోడ్పడుతూ తాను ఎదగాలని చిన్నతనం నుంచే బావించానన్నారు. హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తి చేసిన వెంటనే స్టార్ హోటల్‌లో విదులకు వెళ్లకుండా తానే ఎందుకు వ్యాపారం చేయకుడదని ఆలోచించి, స్వయంగా హోటల్ నడపాలని నిర్ణయించుకున్నాని తెలిపారు. కేవలం రూ.3లక్షలతో మామ మధుమోహన్‌రావు ప్రోత్సహంతో 2009 మే 14న తిరుపతిలో చిల్లీస్ రెస్టారెంట్ స్థాపించానని తెలిపారు. అనతీకాలంలోనే తిరుపతి అన్నారావు సర్కిల్ వద్ద మరో చిల్లీస్ బ్రాంచిని, కడపలో చిల్లీస్ రెస్టారెంట్‌ను స్థాపించానని వెల్లడించారు. బిర్యానీ, చైనీస్ ఐటెమ్స్, తందూరీ, వెజ్, నాన్ వెజ్ పదార్థాలు తమ వద్ద తాజాగా లభ్యమవుతాయన్నారు. క్వాలిటీకి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రతిపదార్థం తాజా ఉండేటివే వాడుతామని, ఎఫ్ఐసి మార్కుల కల్గిన ఆహార పదార్థాలనే వినియోగిస్తామన్నారు. చిల్లీస్‌లో లభ్యమయ్యే ఆహార పదార్థాలకు వినియోగించే వస్తువులన్ని ప్రత్యేకంగా, స్వయంగా డిస్ట్రిబ్యూటర్ కొనుగోలు చేసి నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. రుచికి, శుచికి, నాణ్యతలో రాజీ లేకుండా వ్యవహరిస్తుండడంతో చిన్న, పెద్దా అని తేడా లేకుండా యువతకు, కుటుంబ సమేతంగా వచ్చేవారు, ప్రతిఒక్కరూ మా పదార్థాలను ఆస్వాదిస్తూ, ఆదరిస్తున్నారన్నారు. తాజా ఆహార పదార్థాలకు చిల్లీ అంటే తిరుపతిలో ఒక బ్రాండ్‌గా నిలిచామన్నారు. మా రెస్టారెంట్‌కు వచ్చే వారికి ఉచితంగా మెహంది పెడుతున్నామని, విద్యార్థులకు 5శాతం డిస్కౌంట్ అందిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక నైపుణ్యంగల నిపుణుల ద్వారా, తాజా పదార్థాలతో ఆహారాన్ని తయారు చేస్తున్నామన్నామని అన్నారు. కేవలం 8మంది సిబ్బందితో ప్రారంభమైన మా రెస్టారెంట్ నేడు 160మందికి ఉపాధి కల్పిస్తుందన్నారు. త్వరలో మరింత విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, శ్రీకాళహస్తి, నేంద్రగుంట టోల్‌ప్లాజాల వద్ద చిల్లీస్ రెస్టారెంట్ నెలకొల్పేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎన్ని ప్రత్యేకమైన రెస్టారెంట్లు, హోటళ్లు వచ్చినా మాకు పోటీ రాలేదని, అదే మా బ్రాండ్‌కు ఉన్న ప్రత్యేకత అన్నారు. తాజా ఆహారం కావాలనుకునే వారు... 9248026999, 0877 6457888 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

సేవా మార్గంలో సైతం...

ఒక పక్క వ్యాపార రంగంలో తనకంటూ ఓ ప్రత్యేకత స్థానం సంపాదించుకుని, రాణిస్తూన్నా, సమాజానికి మరింత సహకారం అందించాలనే ఉద్దేశంతో సేవారంగంలోకి ప్రవేశించానని తెలిపారు. కరోనా వంటి ప్రమాదాకర సమయంలో ముఖ్యంగా సెకండ్‌వేలో మా స్నేహితులు చాలా మంది చనిపోయారని తెలిపారు. అది చూసి చలించిపోయానని, డబ్బులు సంపాదించి ఏమి చేస్తాం... పది మందికి ఉపయోగపడుదాం.. కనీసం నలుగురు ప్రాణాలైన కాపాడుదాం అనే ఆత్మతృప్తితో కోసం సేవ చేయాలని బావించానన్నారు. కరోనా సమయంలో రుయా ఆసుపత్రులను సందర్శించాన తను అక్కడ రోగులు, పరిసరాల్లోని అనాధులు కనీసం తిండిలేక అవస్థలు పడుతుండాన్ని గమనించి చలించిపోయాయని, అప్పటికప్పడే రెస్టారెంట్‌కు వచ్చి తాజా ఆహార పదార్థాలు సిద్ధం చేసి, రుయా అధికారులను సంప్రదించి వారి అనుమతితో ఆహారం పంపిణీ చేశానన్నారు. అప్పటి నుంచి కరోనా తగ్గే వరకు ప్రతిరోజు 360మందికి నాణ్యమైన ఆహారాన్ని ఉచితంగా అందిస్తానని, అందులో మాంసాహారం, శాఖాహారం, పండ్లు, గుడ్లు ఉన్నాయన్నారు. కొంతమంది తనకు సహాయం చేస్తామని ముందుకు వచ్చినా, నేను స్వయంగా సంపాదించిన డబ్బులతోనే అన్నదాన కార్యక్రమం చేపట్టానని పేర్కొన్నారు. దీంతో పాటు ప్రాణాపాయస్థితిలో ఉన్న రోగులను ఆదుకునేందుకు తరుచూ ఉచిత రక్తదాన శిబిరాలు నిర్వహించి, స్వయంగా రక్తదానం చేస్తూ, స్నేహితులు, శ్రేయోభిలాసుల ద్వారా కూడా రక్తదానం చేయిస్తున్నానని తెలిపారు. వీటితో పాటు నగరంలో పలు చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేశానని, చల్లటి మట్టికుండల ద్వారా కాకుండా, ఆధునికమైన ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి, పాదచారులకు, వాహనచారులకు మంచి నీరు అందించేందుకు 24 గంటల పాటు అక్కడ ఒక మనిషిని కూడా ఏర్పాటు చేసి, ఇప్పటికి నిరంతరం దాన్ని కొనసాగిస్తున్నామన్నారు.

శ్రీప్రసాద్‌లో మల్టీ స్పెషాలిటీ వైద్యం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ : శ్రీప్రసాద్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో అన్ని రకాల రోగాలకు చికిత్స అందించనున్నట్లు ఆ ఆసుపత్రి అధినేత డాక్టరు జె.వరప్రసాద్ తెలిపారు. స్థానిక మంగళం రోడ్డులోని రాయల్ ఓక్స్ పర్నిచర్ పక్కన, గరుడాద్రి నగర్ వీధిలో ఏర్పాటు చేసిన శ్రీప్రసాద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వద్ద ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ మా ఆసుపత్రిలో అని రకాల వ్యాధులకు చికిత్స అందిస్తామన్నారు. వెంటిలేటర్ మేనేజ్‌మెంట్, ఆస్తమా చికిత్స, హోమ్ ఆక్సిజన్ థెరపి, స్లీప్‌మెడిషన్ వంటి చికిత్సలతో పాటు డాక్టరు హెచ్‌వి.స్నిగ్ధా ఆధ్వర్యంలో చిన్నపిల్లల ఆరోగ్య సమస్యలకు అధునూతనమైన పద్ధతిలో సరికికొత్త సాంకేతి వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. అద్యవసర కేసులకు 24 గంటలు పాటు చికిత్స అందిస్తున్నామని, ఆదివారం సైతం ఏపి సేవలను అందిస్తున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్ నుంచి 7 రోజుల వరకు ఉచిత కన్సల్టేషన్ ఇస్తున్నామని వెల్లడించారు. వివరాలకు 0877 2284888, 7075592921 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

మా ప్రత్యేకతలు

- వెంటిలేటర్ మేనేజ్‌మెంట్
- ఆస్తమా చికిత్స, హోమ్ ఆక్సిజన్ థెరిపి.
- స్లీప్‌మెడిసన్, ఛాతీలో నీరు, చీము తీయుట.
- పల్మనరీ రీహాబిలిటేషన్.
- పిల్లల న్యూట్రిషనల్ అండ్ డైట్ కౌన్సిలింగ్
- 0-18 సంవత్సరాలు వ్యాక్సినేషన్, క్యాచ్ అప్ వ్యాక్సినేషన్.
- ఎన్ఐసియు, ఫాలో అప్ క్లినిక్
- డెవలప్‌మెంట్ అసెస్మెంట్ అండ్ ఫాలో అప్ క్లినిక్
- ఓఆర్ఎస్, కార్నర్ అండ్ రీహైడ్రేషన్ ట్రీట్‌మెంట్.
- గ్రోత్ మానిటరింగ్, డేకేర్ క్లినిక్.
- నెబ్యులైజేషన్ సౌకర్యం.
- అన్ని అదునిక రక్త పరీక్షలు, ఫార్మశీ సౌకర్యం.

కొర్లగుంట మాస్టర్ ప్లాన్ రోడ్డు పరిశీలన

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: నగరపాలక సంస్థ పరిధిలోని కొర్లగుంటలో జరుగుతున్న మాస్టర్‌ప్లాన్ రోడ్డు పనులను కమిషనర్ అనుపమ అంజలి పరిశీలించారు. కార్పొరేటర్ అమర్నాథ్‌రెడ్డి, అదనపు కమిషనర్ సునీతతో కలిసి పనులు పరిశీలించిన కమిషనర్ పనుల పురోగతి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొర్లగుంట మాస్టర్‌ప్లాన్ రోడ్డు పనులు త్వరగా చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇంకా టిడిఆర్ ఇవ్వని వారికి వెంటనే ఇవ్వాలని అదనపు కమిషనర్‌ను ఆదేశించారు. భవనాల తొలగింపుతో పాటు ఇరువైపులా డ్రైనేజీ కాలువల నిర్మాణం కూడా వేగంగా చేయించాలని ఇంజినీరింగ్ సిబ్బందిని ఆదేశించారు.

విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరం

ప్రజాశక్తి-రేణిగుంట : చదువులతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరమని చైల్డ్ డెవలప్‌మెంట్ నిపుణులు ఆశాకిరణ్ అన్నారు. తూకివాకంలోని పొదార్ ఇంటర్నేషనల్ పాఠశాలలో క్రీడాదినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ చదువు ఒత్తిడిలో ఉన్న విద్యార్థులకు క్రీడలు ఎంతో ఉత్తేజాన్ని, ఉపశమనాన్ని కలిగిస్తాయన్నారు. ప్రతి రోజు కొంత సమయమైనా క్రీడలు ఆడే అవకాశాన్ని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు, ప్రధానోపాధ్యాయులు డాక్టర్ మంజువాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

సెంట్రల్ యూనివర్సిటీలో..

పుత్తూరు విద్యార్థులకు ఉత్తమ ర్యాంకు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వ్యక్తిగత సామాజిక సమస్యలన్నింటికీ విద్య చక్కని పరిష్కారమని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ స్పెషల్ తెలుగు పూర్తి చేసిన ఇద్దరు విద్యార్థులకు హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీలో ప్రవేశం లభించింది. ఈ సందర్భంగా కళాశాలలో అభినందన సభ జరిగింది. ఎంఏ తెలుగు ప్రవేశ పరీక్షలో అఖిల భారత స్థాయిలో పుట్టం శోభన్ బాబుకు 16వ ర్యాంకు, పి.శ్వేతకు 52వ ర్యాంకులు సాధించి కళాశాలకు కన్నతల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చారని వారికి అభినందనలు తెలియజేశారు. ఈ సభలో తెలుగు అధ్యాపకులు పి.కుమారి నీరజ, మన్యం నరసింహులు, పి.వరలక్ష్మి. వైస్ ప్రిన్సిపాల్ కోటేశ్వరయ్య, వి.వీరయ్య, టి.నరసింహులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

ఎస్ఐ పురుషోత్తం రెడ్డి

ప్రజాశక్తి -సత్యవేడు: పట్టణ పరిధిలో ఎక్కడ బడితే అక్కడ వాహనాలు నిలుపుకొని ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవని స్థానిక ఎస్ఐ పురుషోత్తం రెడ్డి హెచ్చరించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొందరు నాలుగు చక్రాల వాహనం కార్లను, ద్విచక్ర వాహనాలను నడిరోడ్డుపై ఆపి వెళ్లడం వల్ల ట్రాఫిక్కు నెలకొంటున్నట్టు చెప్పారు. సత్యవేడు ప్రాంతంలో వాహన రాకపోకలు ఇటీవల పెరుగుతున్న నేపథ్యంలో వాహనదారులు వారి వాహనాలను ట్రాఫిక్కు అంతరాయం లేకుండా ఖాళీ స్థలంలో పార్కింగ్ చేసుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా రోడ్లపై వాహనాలు ఆపకుంటే కేసులు నమోదు చేయడానికి కూడా వెనుకాడే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు.

పేదల గుండెల్లో శాశ్వత నివాసం ఇందిరాగాంధీదే

పీసీసీ సభ్యులు కలికిరి నారాయణ స్వామి

ప్రజాశక్తి-పాకాల: పేదల గుండెల్లో శాశ్వత నివాసం మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీదేనని పీసీసీ సభ్యులు, చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెసు పార్టీ ఇన్‌ఛార్జి కలికిరి నారాయణ స్వామి అన్నారు. శనివారం మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ106వ జయంతి సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ దేశానికి ఆమే ఏకైక మహిళాప్రధాని కావడం విశేషం అన్నారు. హరిత విప్లవం, ప్రైవేట్ బ్యాంకుల జాతీయికరణ, సిమ్లా ఒప్పందం, బంగ్లాదేశ్ విముక్తి, అంతరిక్షంలోకి తొలి భారతీయుడిని పంపటం, మెరుగైన విదేశీ విధానాలు ఆమె నాయకత్వ లక్షణాలకు మచ్చుతునకలని కొనియాడారు.

కెమెరామెన్ మురళి కుటుంబానికి జాప్ చేయుత



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): జాప్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గతేడాది మరణించిన సీనియర్ కెమెరామెన్ మురళీ కుటుంబానికి బియ్యం, నిత్యవసర సరుకులను ఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రమణ సహకారంతో రాష్ట్ర కార్యదర్శి కల్లుపల్లి సురేంధర్ రెడ్డి, జాప్ చిత్తూరు, తిరుపతి జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్ కలిసి మురళి కుటుంబానికి అందించారు. తిరుపతి ప్రెస్‌క్లబ్లో శనివారం జాప్ జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్ ఆధ్వర్యంలో కేట్‌కట్ చేశారు. కల్లుపల్లి సురేంధర్ రెడ్డి, ఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవ స్థాపకులు రమణమునికృష్ణయ్య, సెల్వం, చంద్రమోహన్ గౌడ్, రోషన్, వరా, కెమెరామెన్ల అసోసియేషన్ కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రూరల్ మండలంలోని రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ కసింకుప్పం గ్రామంలో గ్రామ సర్పంచ్ విరిత దేవేందర్ రెడ్డి వారి ఆధ్వర్యంలో పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టారు. శనివారం పోవు దారికి ఇరువైపులా ముళ్ళ చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. పంచాయతీల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సాయి శక్తుల కృషి చేస్తున్నామని అందుకు గ్రామపంచాయతీ ప్రజలు సహకరించాలన్నారు. అనంతరం, రామకృష్ణాపురం గ్రామ సచివాలయ భవనంలో ఆధార్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ముళ్ళ చెట్లను తొలగించి శుభ్రం చేయిస్తున్న సర్పంచ్

ఎస్వీయూ ప్రగతిపై సమీక్ష

ఎస్వీయూ ప్రగతిపై సమీక్షిస్తున్నశ్యామల రావు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి జె.శ్యామలరావు సందర్శించి, విశ్వవిద్యాలయం ప్రగతిపై ఎస్వీయూ అధికార్లతో చర్చిం చారు. శనివారం ఎస్వీయూలో వివిధ విభాగాలను పరిశీలించారు. ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య కె.రాజా రెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించి విశ్వవిద్యాలయం అకడమిక్, పరిశోధన రంగాల్లో సాధించిన ప్రగతిని వివరించారు. ఎస్వీయూ గ్రీన్ ఛాంపియన్ అవార్డు పొందడం, ఐయస్ ఓ గుర్తింపు నాలుగు విభాగాల్లో సాధించడం, క్యుయస్ ర్యాంకింగులో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవడం వంటి అంశాలను వివరించారు. ఎస్వీయూ రెక్టార్ ఆచార్య శ్రీకాంత్ రెడ్డి కార్యదర్శికి విశ్వవిద్యాలయం పరీక్షల నిర్వహణ, ఇన్నోవేషన్ ప్రణాళికపై వివరాలు అందించారు. రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ ఎస్వీయూలో జరుగుతున్న అభివద్ధిని పవర్ పాయింట్ ద్వారా తెలియజేశారు. ముఖ్యకార్యదర్శి ఎస్వీయూలోని సీమెన్స్ ల్యాబ్, న్యాక్ కార్యాలయం, ఐఏయస్ఐ, ఓఆర్ఐ విభాగాలను సందర్శించి విశ్వవిద్యాలయ దశ - దిశపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాలకమండలి సభ్యులు ఆచార్య హనుమంతరావు, ఆచార్య పరమగీతం, ఆచార్య మాధవి, ప్రిన్సిపాల్స్ ఆచార్య శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రాచ్యపరిశోధన సంస్థ పరిశీలన

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధన సంస్థను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు శనివారం సందర్శించారు. సంస్థలో ఉన్న తాళపత్ర, కాగితపు రాతప్రతులను ఆసక్తితో తిలకించారు. ఆయా గ్రంథకర్తలను గురించి అడిగి తెలుసుకున్నారు. సంస్థలో గ్రంథాలు సంరక్షింపడే విధానం గురించి, స్కానింగ్ విధానం గురించి, గ్రంథ ముద్రణ ప్రక్రియగురించి తెలుసుకున్నారు. వీరికి సంస్థ ప్రత్యేకతను సంచాలకులు డాక్టర్ సురేంద్రరెడ్డి పరిచయం చేశారు. అనంతరం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాలు అభివద్ధిలోకి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే రోల్ మోడల్‌గా ఉన్న శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం చేపడుతున్న అభివద్ధి కార్యక్రమాలను విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను, మౌలిక వసతులను పరిశీలించారు. మహిళా విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య జమున, కులసచివులు మమత తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ కంపెనీని నమ్మించి ద్రోహం చేసిన ముద్దాయి అరెస్టు

1,013 గ్రాములు బంగారం, లక్ష నగదు స్వాధీనం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ఈస్ట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేఎల్ఎం గోల్డ్ కంపనీలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తిని కంపెనీని మోసం చేసి బంగారు నగలతో పాటు కొంత నగదును కూడా దోచుకొని వెళ్ళిన నిందితున్ని అదుపులోకి తీసుకున్నట్లు తిరుపతి ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్లో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తిరుపతి పట్టణం కొర్లగుంట ప్రాంతంలో కెఎల్ఎం గోల్డ్‌లోన్ ఫైనాన్స్ సంస్థను కొత్తగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఇంతకుముందు శ్రీకాళహస్తిలో జరిగిన పింక్ కేర్ బ్యాంక్ నేరంనకు సంబంధించి అదే తరహాలో ఇక్కడ కూడా జరిగిందన్నారు. ఇదే సంస్థలో పనిచేసే అసిస్టెంట్ మేనేజర్ శాంతకుమార్ ప్రజల దగ్గర నుంచి బంగారం కుదవ పెట్టుకొని వారికి డబ్బులు ఇచ్చే వ్యాపారం, కంపనీ తరపున చేస్తున్నాడు. ఈక్రమంలో దురాశతో ప్రజలు డిపాజిట్ చేసిన బంగారాన్ని శాంతకుమార్ తన సొంత ప్రయోజనాలకు వాడుకునేవారు. అలాగే తన భార్య, స్నేహితుల పేరు పైన బంగారు నగలు కుదవపెట్టి ఇతరుల బంగారాన్ని కూడా ఇతను తీసుకొని ఇతర ఫైనాన్స్ సంస్థలలో పెట్టి లోను డబ్బులు తీసుకొని అవకతవకలకు పాల్పడేవాడు. ఈ విషయాన్ని కంపెనీ పైఅధికారులు గమనించి కంపెనీ లెక్కల కొరకు అధికారులు ఆడిట్ చేయడానికి వస్తారన్న సమాచారాన్ని కంపనీవారు తెలపగా ఆడిట్ జరిగితే తన అవకతవకలు బయటపడతాయని గ్రహించి ఫైనాన్స్ సంస్థలో పెట్టిన ప్రజల, బంగారాన్ని, అతను భార్య బంగారాన్ని ఇదివరికే తన వద్ద ఉన్న లాకర్ కీ సహాయంతో తీసుకొని పారిపోయడు. ఈ సంస్థ లాకర్ కీసు రెండు ఉంటాయని, ఒకటి ఇతని దగ్గర మరోకటి హెడ్ ఆఫీస్‌కు పంపవలసి ఉంటుందన్నారు. కానీ ఇతను సంస్థను మోసం చేయాలి, నగదు దొంగలించాలనే ఉద్దేశ్యంతో రెండవ లాకర్ కీని పై అధికారులకు ఇవ్వకుండా ఇతర దగ్గరే ఉంచుకున్నాడు. ఆ రెండు లాకర్ కీలను ఉపయోగించి ఆ లాక్కర్లో ఉన్న బంగారంతో పాటు నిందితుడు కుటుంబ సభ్యులను తీసుకొని బెంగళూరు, చెన్నై నగరాలకు పారిపోయాడు. అతనిపై నిఘా ఉంచిన పోలీసులు శనివారం అతన్ని అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుండి సుమారు 1013.08 గ్రాముల బంగారాన్ని, లక్ష రూపాయలు నగదును స్వాధీనపరుచుకున్నారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. నిందితుడి అరెస్టుకు సహకరించిన పోలీసులను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ సుప్రజా, డిఎస్పీలు మురళీకష్ణ, నరసప్ప సిఐ శివ ప్రసాద్ రెడ్డి, ఎస్సై స్వాములు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి, వైసిపి వ్యతిరేక పార్టీలు ఏకం కావాలి

సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

ప్రజాశక్తి- తిరుపతి సిటీ : దేశంలోని ప్రైవేట్ విమానాల ద్వారా కోట్లాది రూపాయల అక్రమధనాన్ని తరలిస్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ పేర్కొన్నారు. ప్రైవేట్ విమానాలు, హెలికాప్టర్ల పై నిఘా లేకపోవడంతో యథేచ్ఛగా అక్రమ రవాణా సాగుతోందని విమర్శించారు. తక్షణం ప్రైవేటు విమానాలపై నియంత్రణ పెట్టాలని డిమాండ్ చేశారు. శనివారం తిరుపతి సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విమానాలలో అక్రమధనం రవాణా అవుతోంది అనడానికి మునుగోడు ఎన్నికలలో పట్టుబడిన 700కోట్ల రూపాయలు నిదర్శనమన్నారు. క్యాష్‌నో నిర్వహిస్తున్న చికోడి ప్రవీణ్ ఇలాంటి వ్యక్తులు ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. దేశంలో టెర్రరిజాన్ని నియంత్రించలేని మోడీ అంతర్జాతీయ సదస్సులో టెర్రరిజాన్ని గురించి ప్రస్తావించడం సిగ్గుచేటని, జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నం పర్యటన సందర్భంగా పదివేల కోట్ల రూపాయల చిన్నచిన్న పనులకు శంకుస్థాపనలు చేసిన మోడీ అదే విశాఖలో ఉన్న మూడు లక్షల కోట్ల విలువచేసే స్టీల్ ప్లాంట్ గురించి ప్రస్తావించలేదన్నారు. ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ విభజన హామీల గురించి మాట్లాడకుండా ఆంధ్ర ప్రజలు మంచివారిని పొగిడి వెళ్లిపోవడం దారుణమన్నారు. వైసిపి బిజెపి బంధం విడదీయ రానిదని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో సైతం విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించడానికి వ్యతిరేకిస్తున్నాయని, జగన్మోహన్ రెడ్డి మాత్రం మొట్టమొదట స్వాగతించారని అన్నారు. రాష్ట్రంలోని వైసీపీయేతర పార్టీలు ఏకతాటిపైకి కలిసి రావాలని కోరారు. బిజెపియేతర పాలిత రాష్ట్రాలలో గవర్నర్ల వ్యవస్థ ద్వారా ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. దేశంలో గవర్నర్ల వ్యవస్థను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు బిజెపి వ్యతిరేక పార్టీలు అన్ని కలిసి రావాలని కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి, సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, రాధాకృష్ణ, నగర కార్యదర్శి విశ్వనాథ్ పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ సామాజిక బాధ్యత :ఎన్.దొరస్వామి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: పరివర్తన స్వచ్ఛంద సేవసంస్థ మరియు బాలల సంక్షేమం సంస్కరణల సర్వీసులు, వీధిబాలల సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళంలోని ప్రభుత్వ బాలుర వసతిగహం ప్రత్యేక గహంలో బాలల వారోత్సవాలను పురస్కరించుకొని 'బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై అవగాహన' అనే అంశంపై సమావేశం నిర్వహించడం జరిగిందని పర్యవర్తన సేవాసంస్థ అధ్యక్షులు పి.అమర్నాథ్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ బాలల హోం సూపరింటెండెంట్ పీవీ.రామ్ మనోహర్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఎం.సుధాకర్, మాజీ జిల్లా బాలల సంక్షేమ కమిటీ సభ్యులు దొరస్వామి మాట్లాడుతూ బాలులు నిరంతరం వారి హక్కులను పొందుతూ, అభివృద్ధి పొందుతూ భవిష్యత్తులో జీవన్ నైపుణ్యం కలిగిన వ్యక్తులుగా ఎదిగి ఎటువంటి నిరాశ్రయాలు లేని బాలలకు ఆదర్శంగా నిలవాలన్నారు. సంస్థ సభ్యులు జీ.రుపేస్ బాబు, కే.ప్రదీప్ జేజే హోం డిపార్ట్మెంట్ సిబ్బందికే సుధాకర్, ప్రత్యేక హోం సూపరింటెండెంట్ ఎం.సమిత్ రావు, త్రినాధరావు, మార్గదర్శ అభ్యుదయ సేవా సమితి కార్యదర్శి ఎన్.మల్లీశ్వరి, సభ్యులు నాగరాజు, కుప్పయ్య, హోంలోని పిల్లలు పాల్గొన్నారు.

బ్రహ్మాండనాయకి బ్రహ్మోత్సవం

తిరుచానూరు బ్రహ్మోత్సవాలకు నేడు అంకురార్పణ

ప్రజాశక్తి-తిరుచానూరు: ముల్లోకాలను పాలించే నిండు ముత్తయిదువు పద్మావతమ్మ బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి డిసెంబర్ 29 వరకు జరగనున్నాయి. ఆలయ మాడవీధుల్లో తొమ్మిది రోజులపాటు అమ్మవారు ఉదయం, రాత్రి వేళల్లో వివిధ వాహనాలపై ఆశీనులై ఊరేగుతూ భక్తులకు దర్శనమివ్వనున్నారు. శనివారం ఉదయం 8 గంటలకు అర్చకులు, వేద పండితులు లక్షమార్లు పటిస్తూ కుంకుమార్చన నిర్వహిస్తారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు లక్ష కుంకుమార్చన జరగనుంది. బ్రహ్మోత్సవాలు సకల దేవతలు, అష్టదిక్పాలకులను ఆహ్వానించి తొమ్మిది రోజులపాటు అవరోధాలు లేకుండా సజావుగా జరగాలని ముందు రోజు సాయంత్రం శ్రీపాంచరాత్ర ఆగమ శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు అంకురార్పణ చేపడతారు.

పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి.. ప్రతిరోజు ఉదయం సాయంత్రం అమ్మవారు వివిధ వాహనాలపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.. భారీగా వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని టిటిడి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. అలాగే బ్రహోత్సవాలు జరిగే తొమ్మిది రోజులు పాటు తిరుమల శ్రీవారి లడ్డూలు, రోజుకు 30 వేల అమ్మవారి లడ్డూలు కూడా తిరుచానూరులో భక్తులకు అందుబాటులో ఉంచుతామని అధికారులు తెలిపారు.

కాఫీ పౌడర్‌తో అమ్మవారి చిత్రపటం

2022 శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల సందర్భంగా కేఎస్ఆర్ కళ్యాణ మండపం వద్ద తిరుచానూరు సర్పంచ్ రామ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో 40 అడుగుల కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవెంకటేశ్వర స్వామి పట్టపురాణి అలవేలుమంగ తాయార్ చిత్రపటాన్ని కాఫీ పౌడర్‌తో తయారు చేశారు. ఈ చిత్రపటాన్ని పంచమి తీర్థం వరకు కెఎస్ఆర్ కళ్యాణ మండపం ఉంచడం జరుగుతుందన్నారు. తిరుచానూరు సర్పంచ్ రామ చంద్రారెడ్డి, ఎంపీటీసీ నరేష్ రెడ్డి, వార్డు నెంబర్లు మునేంద్ర రాయల్, చంద్రశేఖర్ ఆజాద్, యాగ, పసుపు చంద్ర, చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ ఆర్ యూత్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పండ్లతో ఆరోగ్యం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తాజా పండ్లలో దేహ ఆరోగ్యం దాగి ఉందని ఎంజీఎం సంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ తెలిపారు. స్థానిక ఎంజీఎం స్కూల్‌లో శనివారం ఫ్రూట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పండ్ల బొమ్మలు వేసి వాటి ఆవశ్యకతను తెలియజేశారు. అనంతరం ఫ్రూట్స్ బొమ్మలతో ఫోటోలు ఉత్సాహంతో కేరింతలు వేశారు. ప్రధానోపాధ్యాయుడు మునిరత్నం నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధులకు 'రత్నం' చేయూత

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలంలోని తొండమాన్ పురం వృద్ధుల సంక్షేమ ఆశ్రమానికి పట్టణానికి చెందిన 'డాక్టర్ కిషోర్స్ రత్నం' పాఠశాల యాజమాన్యం శనివారం నిత్యావసర సరుకులు అందజేసింది. నవంబర్ 14న చిల్డ్రన్స్ డే రోజు వర్షం కారణంగా వాయిదా పడ్డ ఈకార్యక్రమాన్ని శనివారం నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. విద్యార్థి దశ నుంచే పిల్లలకు సేవా కార్యక్రమాలు అలవాటు చేయాలన్న ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని మేనేజర్ శ్రీఆచారి తెలిపారు.

పీజీ అడ్మిషన్ల గడువు పెంపు

రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్వహించిన పీజీ సెట్ 2022లో సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 22 దాకా రిపోర్టు చేయవ్చని రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ మొదటి విడతలో సీట్లు పొందిన విద్యార్థులు 19వ తేదీలోపు రిపోర్టు చేయవలసి ఉండగా ఉన్నత విద్యామండలి ఆదేశానుసారం ఈ నెల 22 తేదీ వరకు విద్యార్థులు చేరవచ్చని వారు తెలిపారు.

సబ్సిడీ వేరుశనగ పంపిణీ

ప్రజాశక్తి - పిచ్చాటూరు: ముదియూరు సచివాలయ పరిధిలోని రైతులకు వేరుశనగ సబ్సిడీ కాయలను ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం శనివారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతన్నల కోసం వేరుశనగ కాయలను కొనుగోలు చేసి భారీ మొత్తంలో సబ్సిడీ రూపంలో తక్కువ ధరతో రైతులకు అందిస్తుందని తెలియజేశారు. తహశీల్దార్ మధుసూదన్ రావు, ఎంపిడివో శ్రీనివాసులు, వ్యవసాయ ఏవో సంజీవరెడ్డి, సర్పంచ్ కేజి రోస్ రెడ్డి, శ్యామల, ఎంపీటీసీ రాఘవమ్మ, శోభన్ బాబు, భాస్కర్ నాయుడు, ఛైర్మన్ వెంకటేశులు, పద్మనాభం, తొప్పయ్య, పాల్గొన్నారు.

చర్మవ్యాధి నివారణకు టీకాలు

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్ : చర్మవ్యాధి నివారణకు పాడి రైతులు ఆవులకు టీకాలు వేయించాలని పశు వైద్యాధికారిణి డాక్టర్ శ్రీదేవి సూచించారు. శనివారం పుత్తూరు మండలంలోని శిరుగురాజుపాలెం పంచాయతీలో గ్రామంలో పాడి ఆవులు, గేదెలకు లంపీ చర్మ వ్యాధి నివారణ కోసం ఉచితంగా టీకాలు వేశారు. వైద్యాధికారి శశికళ. మాట్లాడుతూ వ్యాధి ప్రారంభంలో గుర్తించి వైద్యం అందిస్తే నివారించవచ్చున్నారు. . సర్పంచి మురళీమోహన్, పశుసంవర్ధక శాఖ సహాయకులు మహేశ్వరి, సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

కారును ఢీకొన్న గూడ్స్ లారీ

- తప్పిన పెనుప్రమాదం

ప్రజాశక్తి-గూడూరు: జాతీయ రహదారి మనుబోలు రోడ్డు వద్ద శనివారం ఉదయం కారును గూడ్స్ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు వెనుక భాగం ధ్వంసం కాగా కారులో ప్రయాణిస్తున్న కుటుంబ సభ్యులు తృటిలో ప్రమాదం నుండి బయటపడ్డారు. అనంతపురం నుండి గూడూరుకి బంధువుల ఇంటికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అనంతపురం నుండి క్షేమంగా వచ్చి 10నిమిషాల్లో గూడూరుకు చేరుకునే సమయంలో బద్వేల్ రోడ్డు వద్ద కారును లారీ ఢీకొనడంతో ఆ కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రోడ్డుకు అడ్డంగా నిలిచిపోయిన వాహనాలను పక్కకు తీసి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వాహనాలను వదిలారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్ చేపడుతున్నారు.

స్తంభాన్ని ఢీకొన్న లారీ

రాకపోకలకు తీవ్ర అంతరాయం

ప్రజాశక్తి-గూడూరు : పట్టణంలోని సంగం థియేటర్ కూడలి ప్రాంతంలో ఉన్నసెంట్రల్ లైటింగ్ స్థంభాన్ని శనివారం వేకువజామున లారీ ఢీకొనడంతో స్తంభం విరిగిపోయింది. దీంతో ఆ మార్గంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. జరిగిన సంఘటనను తెలుసుకున్న పురపాలక కమిషనర్ అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. రహదారికి అడ్డంగా ఉన్న స్తంభాన్ని తొలిగించారు. ఈ సందర్భంగా కమిషనర్ సాయినాధ్ మాట్లాడుతూ తరచూ ఈ కూడలి ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. సీసీ కెమెరాల ద్వారా వాహనాన్ని గుర్తిస్తున్నామన్నారు. ప్రమాదాలు జరగకుండా ఉండేలా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుచేస్తామని ఆయన వివరించారు.

తేలు కాటుకు వ్యక్తి మృతి

ప్రజాశక్తి -దొరవారిసత్రం : మండల పరిధిలోని శ్రీధనమల్లి గ్రామానికి చెందిన ఇలప వెంకటేశ్వర్లు(37)కి తేలు కుట్టడంతో శనివారం మృతి చెందాడు. వివరాల మేరకు వెంకటేశ్వర్లు శుక్రవారం రాత్రి తన ఇంటి వద్దనే తేలు కుట్టడంతో అతని సూళ్లూరుపేట ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. అనంతరం తనను ఇంటికి తీసుకొని వచ్చేయగా శనివారం మృతి చెందాడని బంధువులు తెలిపారు. మృతుడికి వివాహమై భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇతను మృతి చెందడంతో కన్నీరు మున్నీరయ్యారు.

నిర్వాసితులకు ప్రభుత్వ సాయం అందలేదు..

జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: జనసేన పీఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఓ ప్రైవేట్ హోటల్లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోవడంపై ఎంక్వైరీ రిపోర్ట్‌ను ప్రభుత్వం బయట పెట్టాలని డిమాండ్ చేశారు. డ్యాం కొట్టుకుపోయి ఏడాది అయినా నిర్వాసితులకు ఇప్పటి వరకు ప్రభుత్వ సాయం అందలేదని విమర్శించారు. నిర్వాసితులకు సాయం చేయలేని జగన్ సిఎం గా కొనసాగే అర్హత లేదన్నారు. నెలలోపు ప్రభుత్వం నిర్వాసితులను ఆదుకోకపోతే అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామన్నారు. జనసేన పర్యటన నేపథ్యంలో హౌసింగ్ శాఖ బాధితుల ఖాతాల్లో డబ్బులు వేసినట్లు ప్రచారం చేసారని, ఏ ఒక్క బాధితుడికి ప్రభుత్వం రూపాయి కూడా వేయలేదని అన్నారు. వచ్చే వారం బాధితులకు మరోసారి జనసేన సాయం అందిస్తుందని స్పష్టం చేశారు.

శ్రీరామలో 'ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్' పై వర్క్‌షాప్

ప్రజాశక్తి- తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడీ మార్గంలో గల శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్, కోడ్ స్టూడియో, బెంగళూరు వారి ఆధ్వర్యంలో శనివారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో భాగంగా చివరి సంవత్సరం విద్యార్థులకు మన జీవన సరళిలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ప్రాముఖ్యతను వివరించారు. కంపెనీ ప్రతినిధులు అర్జునరెడ్డి విద్యార్థులకు నిత్య జీవన సరళిలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌ని ఎన్ని రకాలుగా ఉపయోగించవచ్చో ప్రాక్టికల్ గా చేసి విద్యార్థిలకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జయచంద్ర ఈ వర్క్ షాపును ప్రారంభించి కంపెనీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల ఛైర్మన్ మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ నేడు కంప్యూటర్ సహాయం లేకుండా మానవుల జీవితం ముందుకు సాగటం లేదని, అలానే కంప్యూటర్ సైన్స్ విభాగంలో వచ్చే కొత్త టెక్నాలజీస్ గురించి తెలుసుకోవాలని సూచించారు. కళాశాల సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్నెం అరవిందుకుమార్ రెడ్డి, విభాగఅధిపతి జి.లక్ష్మీకాంత్, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ యెన్, దీపక్ కుమార్, డాక్టర్ జె.నాథమునెయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్జాల వలలో పడవద్దు

సినీనటులు కెవి ప్రదీప్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడి మార్గంలోని శ్రీ అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసంపై సినీ నటులు కే.వి ప్రదీప్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేడు సమాజంలో సామాజిక మాధ్యమాలు, అంతర్జాలంలో అందుబాటులో ఉన్న శోధనలతో చాలా జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.. చాలా ఉదాహరణలతో నిజ జీవిత విలువల గురించి 1600 మంది విద్యార్థులకు సినీ నటులు ప్రదీప్ తనదైన శైలిలో చెప్పారు. సినీ నటులు ప్రదీప్ చెప్పిన ఉదాహరణలను విద్యార్థులు పరిగణలోకి తీసుకోవాలని కళాశాల ఛైర్మన్ గంగిరెడ్డి, ప్రిన్సిపాల్ నాదముని రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, మొదటి ద్వితీయ సంవత్సర బీటెక్ విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE, PUTTUR
I.A.NO. 1737/2021
O.S.NO. 386/2021

Between:
C.Vilvanathan.
...Petitioner/Plaintiff
And
N.M.Sekhar and others.
...Respondents/Defendants

NOTICE TO THE RESPONDENT NO.2

To
R2. G.Lokesh,S/o Late G.Janardhan, Kasipeta Street,Venkatagiri Town & Mandal,Tirupati District, A.P.

Please take notice that the above in I.A.NO.1737/2021 in O.S.No.386/2021 is posted to 21-11-2022 for your appearance. Soplease to be attend on 21-11-2022 at 10.30 A.M. before the Hon'ble Principal Junior Civil Judge's Court, Puttur either in person or through your Advocate and file your objections if any, failing whichthe matter will be decided exparte against you on your absence.

//By order of court//
P.N.ANBALAGAN,
Advocate for the Petitioner/Plaintiff, PUTTUR.

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE, PUTTUR
I.A.NO. 1737/2021
O.S.NO. 386/2021

Between:
C.Vilvanathan.
...Plaintiff
And
N.M.Sekhar and others.
...Defendants

NOTICE TO THE RESPONDENT NO.2

To
D2 G.Lokesh, S/o Late G.Janardhan, Kasipeta Street, Venkatagiri Town & Mandal, Tirupati District, A.P.

Please take summons that the above in OS.No.386/2021 is posted to 21-11-2022 for your appearance. So please to be attend on21-11-2022 at 10.30 A.M. before the Hon'ble Principal Junior CivilJudge's Court, Puttur either in person or through your Advocate and file your objections if any, failing which the matter will bedecided exparte against you on your absence.

//By order of court//
P.N.ANBALAGAN,
Advocate for the Petitioner/Plaintiff, PUTTUR.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO. 325/2022

షేక్ షర్మిల, సయ్యద్ అఫ్జల్. ...వాదులు
Vs
Nill. ...ప్రతివాదులు

జనరల్ నోటీసు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై కోర్టులో ఎస్.కె.షర్మిల, ఎస్.డి.అఫ్జల్‌అనం వారు పరస్పర అంగీకారంతో (Mutual Divorce) విడాకులు పొందుటకు వాళ్ళ మత ఆచారం ప్రకారం దావా నెం.325/2022 అను గోవాను దాఖలు చేసిఉన్నారు. ఇందు నిమిత్తం ఎవరికైనా అభ్యంతరం ఉంటే తెలుపుకోవలసినదిగా కోర్టు వారు జనరల్ నోటీసు ఆర్డర్ చేసిఉన్నారు. కావున పైన తెలిపిన నోటీసు ఆర్డర్ చేసి ఉన్నారు. కావున పైన తెలిపిన విషయంలో ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నఎడల తేది: 5-12-2022న ఉదయం 10.30గంటలకు పై కోర్టు నందు మీరు నేరుగా గాని, లాయర్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని ఎడల కోర్టు వారు పైన తెలిపిన వారికి విడాకులు మంజూరు చేయుదురు.

కె.కొండలరావు, M.A.,L.L.B.,
వాదులు న్యాయవాది,
గూడూరు. సెల్: 8555014024.